అభివృద్ధి సంక్షేమాలే కాంగ్రెస్ పార్టీ

ప్రధాన ఎజెండా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో జాఫ్లీహిల్స్ బంటింటి ప్రచారంలో పాల్గొన్న జవాహర్ నగర్ ఇన్చార్జ్ జన్ను అరుణాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం

జాఫ్లీహిల్స్ కోసం, నవీన్ యాదవ్ అన్న కోసం - మేమున్నాం, మద్దతుగా నిలుస్తాం!
అన్న కోసం అడుగుపెట్టాం, జాఫ్లీహిల్స్ గెలిపించే వరకు ఆగం!

జాఫ్లీహిల్స్, నవంబర్ 3,తరంగాలు:

అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అని జవహర్ నగర్ ఇన్చార్జ్ జన్ను అరుణాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం అన్నారు.సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో జాఫ్లీహిల్స్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ బాత్ వెంబర్ 213లో జవాహర్ నగర్ ఇన్చార్జ్ జన్ను అరుణాకర్, కాంగ్రెస్ వంద ఓట్ల ఇంచార్జ్ టి ప్రకాష్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాఫ్లీహిల్స్ లో బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ ఒక టీస్ బిడ్ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. జాఫ్లీహిల్స్ ప్రజల స్పాగతిస్తున్న తీరు చూస్తుంటే ఇప్పటి నుండి బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని తేల్చిచెప్పారు.వచ్చేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో జాఫ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కరుంటే ఒక్క తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయలేక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.యావత్ భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా నిరుపేదలందరికి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వారు కొనియాడారు. రాష్ట్ర జనాభాలోని 85 శాతం మంది ఎస్.సి,ఎస్.టి, బి.సి, మైనారిటీ ప్రజలకు సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజలలో రోజు రోజుకు విశ్వసనీయత పెరుగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని టిఆర్ఎస్,బిజెపి పేక్ న్యూస్ లు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయడం ఆకాశం మీద ఉమ్మి వేయడం ఒక్కటే అని హితవు పలికారు. టిఆర్ఎస్ టిఆర్ఎస్,బిజెపి,బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన జాఫ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరం భాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా యువజన నాయకులు బిర్రు రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు నంకిసేని గంగరాజు,నాళ్ల సుధాకర్, బత్తిని రాజబాబు, చిరుమల్ల నాగరాజు తో పాటు జవహర్ నగర్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.